నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శుక్రవారం మే 24 , 2024 www.navatelangana.com

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని చైతన్యనగర్‌కు చెందిన పచ్చ వెంకటరత్నం గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు జయ దంపతులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్ నల్లమోతు సిద్ధార్థ్ సంతాపం తెలిపారు.

చెరువు శిఖం భూమిలో అక్రమ కట్టడాలు చేపడితే కఠిన చర్యలు

- ఆర్డీఓ శ్రీనివాసరావు



నవతెలంగాణ-మిర్యాలగూడ

చెరువు శిఖం భూమిలో అక్రమ కట్టడాలు చేపడితే కఠిన చర్యలు చేపడుతామని ఆర్డీఓ శ్రీనివాసరావు హెచ్చరించారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని కృష్ణారెడ్డి కుంటను ఆయన పరిశీలించారు. ఈ కుంట 18. 20 ఎకరాలు ఉండాల్సి ఉండగా 11 ఎకరాలకు పైగా సమీపంలో రైతులు సాగు చేస్తున్నారని కొంతమంది అక్రమ కట్టడాలు చేస్తున్నారని తమకు ఫిర్యాదు అందిందని తెలిపారు .చెరువు శిఖం భూములు అక్రమ కట్టడాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుంట విస్తీర్ణం ప్రకారంగా ఐబీ అధికారులు కుంటలు రక్షించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు .ఆయన వెంట తహసిల్దార్ హరిబాబు ఆర్ఐ సత్యనారాయణ ఉన్నారు.

అశ్రునయనాల మధ్య అనంతరామశర్మ అంత్యక్రియలు



- నిర్బంధాలను ఎదిరించి పార్టీ నిర్మాణానికి కృషి :జూలకంటి రంగారెడ్డి
- అనంతరామ శర్మ స్వగ్రామం పిట్టంపల్లిలో అంత్యక్రియలు

నవతెలంగాణ -కట్టంగూర్

నిర్బంధాలను ఎదిరించి ప్రజల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి పెన్నా అనంతరామ శర్మ అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ బుధవారం రాత్రి మృతిచెందగా ఆయన స్వగ్రామం కట్టంగూరు మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అనంతరామశర్మకు ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరుగా, నాటి నుంచి నేటి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం ఆయన చివరి వరకు కృషి చేశారని కొనియాడారు. నాడు అనేక నిర్బంధాలు, ఆటుపోట్లకు ఎదుర్కొని పేద ప్రజల కోసం, పార్టీ నిర్మాణం కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ ప్రాంతంలో కనీస వసతుల కోసం ఆయన అనేక పోరాటాల నిర్వహించారని పేర్కొన్నారు. ఆయన మృతి పార్టీకి, ప్రజలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి ,నల్గొండ, భువనగిరి, సూర్యాపేట, జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎండి.జహంగీర్, మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా నాయకులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, చిన్నపాక లక్ష్మీనారాయణ, సయ్యద్ హాషం,పాలడుగు ప్రభావతి బొజ్జ చిన్న వెంకులు, దండంపల్లి సత్తయ్య , నాంపల్లి చంద్రమౌళి, పెంజర్ల సైదులు, ఇటుకల సురేందర్,చిలుముల హేమంతయ్య, ఎన్నా నర్సిరెడ్డి, కారింగు మల్లేష్, జాలాంజనేయులు,గోలి స్వామి, గుండమల్ల బిక్షం, నాయకులు కటికం సత్తయ్య గౌడ్ మాజీ ఎంపీపీ కొండా లింగస్వామి, మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ చేగోని సాయిలు,పల్నాటి నరసింహారెడ్డి, పాటల వెంకట్ రెడ్డి, అనంతరామశర్మ కుమారులు పెన్నా రవికాంత్ శర్మ యాదగిరి శర్మ, సరేశ్‌శర్మ, కుమార్తె సీతమ్మ , పెద్ద ఎత్తున సమీప గ్రామాల ప్రజలు పాల్గొన్నారు .



నివాళులర్పిస్తున్న రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, మల్లులక్ష్మి, తదితరులు



కట్టంగూరులోని పిట్టంపల్లి గ్రామంలో అనంతరామశర్మకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న కుమారులు



కట్టంగూరులోని పిట్టంపల్లి గ్రామంలో అంత్యక్రియల సందర్భంగా మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి



నివాళులర్పిస్తున్న ఎస్.వీరయ్య, తదితరులు

సంతాపం ప్రకటించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి, పలు పార్టీల నాయకులు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

కమ్యూనిస్టు నేత తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పెన్నా అనంతరామ శర్మ బుధవారం రాత్రి పట్టణంలోని రామగిరిలోని తన నివాసంలో మృతి చెందారు. గురువారం ఆయన పార్థివదేహాన్ని పార్టీ నాయకులు, ప్రజల సందర్శనార్థం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఉంచారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపెల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, డిజి.నరసింహారావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, నల్లగొండ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, సూర్య ,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, పాలడుగు నాగార్జున, నారి ఐలయ్య, పాలడుగు ప్రభావతి, కందాల ప్రమీల, బండ శ్రీశైలం, చిన్నపాక లక్ష్మీనారాయణ, సయ్యద్ హాషం, పుచ్చకాయల నర్సిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చెరుకు సుధాకర్, బీజేపీ రాష్ట్ర నాయకులు మాధగోని శ్రీనివాస్ గౌడ్, పిల్లి రామరాజు యాదవ్, ఐలూ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పెన్నా అనంతరామశర్మకు నివాళులర్పించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వం, పలుపార్టీల నాయకులు



















ప్రభుత్వ పాఠశాలల్లో...
మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు :డీఈఓ



నవతెలంగాణ-మిర్యాలగూడ

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పర్యవేక్షణలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నామని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి పేర్కొన్నారు. మండల వనరుల కేంద్రం ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ముత్తిరెడ్డి కుంట కమ్యూనిటీ హాల్, శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు యూనిఫామ్ కుట్టే విధానాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన దారం వాడి కుట్లు ఊసిపోకుండా రెండుసార్లు కుట్టాలని సూచించారు. జిల్లాలో 1280 పాఠశాలల్లో 87015 విద్యార్థులకు యూనిఫామ్ కుట్టుటకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పర్యవేక్షణలో స్వయం సహాయక సంఘాలకు అప్పగించామని జూన్ 6 లోపు ఒక జత యూనిఫామ్ కుట్టి పాఠశాలలకు అందించాలని కోరారు. జూన్ 12న పాఠశాల పున ప్రారంభం నాటికి విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు అందించాలని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం ఇస్లాంపూరలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించి జూన్ 10 లోపు పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు వేసవి సెలవులలో ఉన్నప్పటికీ పాఠశాలల్లో జరుగుతున్న పనులను తరచుగా పర్యవేక్షించి వేగవంతంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట మండల విద్యాధికారి ఎం .బాలాజీనాయక్ ఉన్నారు.

లైసెన్సు కల్గిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

నవతెలంగాణ - చండూరు

లైసెన్సు కల్గిన విత్తన డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని ఏఈఓ లు నాగార్జున, నిఖిల్ కుమార్, శోభారాణి సూచించారు. గురువారం మండలం లోని శిర్దపల్లి, తుమ్మలపల్లి గ్రామాల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సబ్సిడీలో ఉన్న పచ్చి రొట్ట విత్తనాలు అగ్రో రైతు సేవ కేంద్రం చండూరు, గట్టుపల్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిల్ కుమార్, నాగార్జున,శ్రీ లేఖ, రాయడం శోభ రాణి తదితరులు పాల్గొన్నారు.

48 గంటల ముందు నుండే సభలు.. సమావేశాలు నిషేధం

27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 పోలింగ్
నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా శిక్షార్హులు
కలెక్టర్ దాసరి హరిచందన



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలో భాగంగా పోలింగ్ ముగిసే సమయానికి (ఈనెల 27సాయంత్రం 4గంటలు) 48 గంటల ముందు నుండి ఎలాంటి బహిరంగ సభలు,సమావేశాలు, ప్రచారాలు నిర్వహించడం నిషేదమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రులు ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్,ఖమ్మం,నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికలకు ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శాసనమండలి ఉపఎన్నిక సందర్భంగా పోలింగ్ ముగిసే సమయమైన 27వ తేదీ సాయంత్రం 4 గంటల ఆధారంగా చేసుకుని 48 గంటల ముందు నుండి ఎలాంటి ప్రచారం చేయవద్దని ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. అందువల్ల ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, పార్టీలు ఈనెల 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి వారి ప్రచారాన్ని ముగించాలని కోరారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ప్రచారం చేసినట్లయితే ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టరీత్యా శిక్షార్హులవుతారని వెల్లడించారు. అందువల్ల శాసనమండలి ఉప ఎన్నికలు పోటీలో ఉన్న అభ్యర్థులు రాజకీయ పార్టీలు 1951 ప్రజాప్రతినిధ్య చట్టంలోని 126వ సెక్షన్‌ను తు.చ తప్పకుండా పాటించి పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి ఎలాంటి ప్రచారాలు నిర్వహించవద్దని, ఈ విషయాన్ని వారి కార్యకర్తలకు, రాజకీయ నాయకులకు ర్యాలీలను తీసే వారికి అందరికీ సమాచారం ఇవ్వాలని కోరారు. పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి ఇతర ప్రాంతాల వారు నియోజకవర్గంలో ఉండకుండా, కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాల్స్ వంటివి తనిఖీ చేసి బయట నుండి వచ్చిన వారిని పంపించివేయాలని, అలాగే లాడ్జిలు, గెస్ట్‌హౌస్‌లు అన్నింటిని పరిశీలించాలని ఎమ్మెల్సీ నియోజకవర్గం, జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | మే24, 2024 | www.navatelangana.com

ప్రయివేట్ పాఠశాలల్లో తనిఖీలు



నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని ప్రైవేట్ పాఠశాలలను మండల అభివృద్ధి అధికారి శ్యాంసుందర్ రెడ్డి మరియు మండల విద్యాధికారి ఛత్రూ నాయక్‌లు తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని అంజలి స్కూల్ మరియు మాతృశ్రీ విద్యాలయాలను సందర్శించి పాఠశాలలోని మౌలిక వసతులు, ఫీజు వివరాలు, బస్సుల ఫిట్నెస్ గురించి ఆయా పాఠశాలల యాజమాన్యం, కరస్పాండెంట్‌ల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుండి ఫీజులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు ఎస్.కె మదర్, సైదిరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి పనులను తనిఖీ చేసిన డీఆర్‌డీఓ పీడీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని లింగాల గ్రామంలోని బత్తిని అంజయ్య ఫారం చెరువులో ఉపాధి హామీ పనులను డీఆర్డీఓ పీడీ మధుసూదన్ రాజు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా ఆన్ లైన్ లో హాజరు నమోదు, మస్టర్లను పరిశీలించారు. కూలీలతో వేతనాలు అందుతున్నాయో లేదా అని అడిగి తెలుసుకున్నారు. కూలి వేతనాలు ఇచ్చే విషయంలో కూలీలను ఎటువంటి ఇబ్బందులకు గురికావద్దని ఎప్పటికప్పుడు వారి వేతనాలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. పనివద్ద ఉపాధి కూలీల సౌకర్యాలను పరిశీలించారు. గ్రామస్థులు అందరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జన్జనాల వెంకటేశ్వరరావు, యంపీవో నరేష్, ఏపీవో రవి, ఈసీ మహేష్, టిఎ ఏకస్వామి, వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నిర్మల, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

అనంతరామ శర్మ మృతి పార్టీకి తీరనిలోటు

- పెన్నా అనంతరామ శర్మ సంతాప సభలో మల్లు లక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ మృతి పార్టీకి తీరనిలోటని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. బుధవారం రాత్రి 9 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు పెన్నా అనంతరామ శర్మ మృతికి సంతాపంగా గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన అనంతరం ఆమె మాట్లాడారు. కట్టంగూర్ మండలం పిట్టంపల్లిలో జన్మించిన అనంతరామ శర్మ చిన్నప్పటినుంచి ప్రగతిశీల భావాలతో పెరిగారని పేర్కొన్నారు. తొలుత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని ఆ తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం వైపు వచ్చారని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. నల్గొండలోని ఎన్జీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కమ్యూనిస్టు పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా పని చేశారని తెలిపారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో



పనిచేస్తూ అనంతరం సీపీఐ(ఎం) పార్టీలో కీలక నేతగా ఎదిగిన మహానేత శర్మ అని చెప్పారు. ప్రారంభంలో సీపీఐ(ఎం) లో కీలకంగా ఉంటూ దండంపల్లి గ్రామ సర్పంచ్‌గా కూడా రెండు దశాబ్దాలకు పైగా పనిచేసి గ్రామ అభివృద్ధికి విశేషసేవలు అందించారని కొనియాడారు. నల్లగొండ జిల్లాలో కార్మిక ఉద్యమాన్ని పటిష్టం చేసేందుకు సీఐటీయూలో జిల్లా కార్యదర్శిగా చాలాకాలం పని చేసారని తెలిపారు. సీపీఐ(ఎం) నల్లగొండ డివిజన్ కార్యదర్శి గాను చాలా కాలం సేవలు అందించారని అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా చాలాకాలం బాధ్యతలు నిర్వహించారని చెప్పారు. స్వాతంత్ర సమరయోధుల పెన్షన్ల కోసం అనేక పోరాటాలు చేశారని తెలిపారు. సమరయోధుల పెన్షన్ల సంఘం కన్వీనర్‌గాను వ్యవహరించరాని పేర్కొన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలి శెట్టి యాదగిరిరావు, మట్టి పల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి, ఎల్గూరి గోవింద్, మేకన బోయిన శేఖర్, జిల్లపల్లి నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, కొప్పుల రజిత, చిన్న పంగ నరసయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, నాయకులు ఎం. రాంబాబు, వల్లపు దాసు సాయికుమార్, చెరుకు సత్యం, మామిడి సుందరయ్య,కోడి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: పెన్నా అనంతరామ శర్మ పార్థీవ దేహానికి సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్ కొదమ గుండ్ల నగేష్, సీఐటీయూ నాయకులు నీలా రామ్మూర్తి సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య భూమిక పోషించి సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యునిగా, నల్లగొండ ఉమ్మడి జిల్లాలో పార్టీ అభివృద్ధికి సీఐటీయూ నాయకునిగా కార్మిక ఉద్యమాన్ని బలోపితం చేసిన దాంట్లో అతని కృషి మరవలేనిదని వారన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు నేటితో గడువు ముగింపు

- ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ని సందర్శించిన కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ రోజు విధులు నిర్వహించే గ్రాడ్యుయేట్ ఉద్యోగులు కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావు, అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంకతో కలసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ బుధవారం నుండి గురువారం వరకు రెండు రోజులలో 182 మంది పోలింగ్ రోజు



విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు ని వినియోగించుకున్నారని, నేడు చివరి రోజు కాబట్టి ఉదయం 8:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు కలెక్టరేట్‌లోని ఓటర్ పేసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ పట్టభద్రుల ఓటు హక్కుని వినియోగించుకోవాలని తెలిపారు.

జనసందోహం నడుమ స్వామివారి కల్యాణం

నవతెలంగాణ-మఠంపల్లి



మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి కల్యాణం బుధవారం అర్ధరాత్రి నుండి గురువారం తెల్లవారుజాము వరకు జనసందోహం నడుమ ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని బొర్రా వెంకట వాసుదేవాచార్యులు శాస్త్రోక్తముగా నిర్వహించారు. కల్యాణ ప్రత్యక్ష వ్యాఖ్యాతలుగా సోమయాజు లక్ష్మీనరసింహశాస్త్రి, కొండవీటి శ్రీనివాస్ శర్మ, మహాదేవ శర్మలు వ్యవహరించారు. గురువారం సుప్రభాతసేవ, వేదపఠనం, సీతారామ కల్యాణం హరికథ, శ్రీమట్టపల్లి క్షేత్ర మహత్యం బుర్రకథ వంటిసంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరు విజయ్ కుమార్, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, వేద పండితులు బొర్రా వాసుదేవాచార్యులు, దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, తూమాటి శ్రీనివాసాచార్యులు, బ్రహ్మాచార్యులు, రామాచార్యులు, పద్మనాభచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రీనాథ్ చార్యులు, పనిభూషణ మంగాచార్యులు పాల్గొన్నారు.

ఉత్తమ్ నిజాయితీని శంకించే అర్హత ఎవరికీ లేదు

- కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్



నిజాయితీకి నిలువెత్తు రూపమైన భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిజాయితీని శంకించే హర్హత రాష్ట్రంలో ఏ ప్రతిపక్ష నాయకుడుకీ లేదని తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. గురువారం పట్టణంలో రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ సభ్యురాలు రాజ్యలక్ష్మితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని ఆయన అన్నారు. మరోసారి ఉత్తంకుమార్ రెడ్డి పై ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. గత 30 ఏళ్లుగా ఉత్తమ్ దపతులు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. రెండు నియోజకవర్గాల ప్రజలే తమ బిడ్డలుగా భావిస్తూ నిజాయితీగా ఉంటూ ప్రశాంత వాతావరణంలో ఆదర్శమైన రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.

నీతికి, నిజాయితీకి మారుపేరు అనంతరామ శర్మ

- నవతెలంగాణ దినపత్రిక ఉమ్మడి నల్గొండ జిల్లా మేనేజర్ మట్టయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

నీతికి, నిజాయితీకి మారుపేరైనా స్వాతంత్ర సమరయోధుడు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ మృతి పార్టీకి తీరనిలోటని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నవ తెలంగాణ దిన పత్రిక ఉమ్మడి నల్గొండ జిల్లా మేనేజర్ మట్టయ్య అన్నారు. అనంత రామ శర్మ మృతికి సంతాపంగా గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన సంతాప సభలో చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించిన అనంతరం మాట్లాడారు. కట్టంగూర్ మండలం పిట్టంపల్లిలో జన్మించిన అనంతరామ శర్మ చిన్నప్పటినుంచి ప్రగతిశీల భావాలతో పెరిగారని పేర్కొన్నారు. తొలుత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని ఆ తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం వైపు వచ్చారని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. నల్గొండలోని ఎన్జీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కమ్యూనిస్టు పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా పని చేశారని తెలిపారు. సీపీఐ(ఎం) లో కీలకంగా ఉంటూ దండంపల్లి గ్రామ సర్పంచ్‌గా రెండు దశాబ్దాలకు పైగా పనిచేసి గ్రామ అభివృద్ధికి విశేషసేవలు అందించారని కొనియాడారు. రైతు,



వ్యవసాయ కార్మిక ఉద్యమాల్లో కీలక భూమిక పోషించారన్నారు. స్వాతంత్ర సమరయోధుల పెన్షన్ల కోసం అనేక పోరాటాలు చేశారని తెలిపారు. సమరయోధుల పెన్షన్ల సంఘం కన్వీనర్ గాను వ్యవహరించరాని పేర్కొన్నారు. చివరి వరకు నమ్ముకున్న కమ్యూనిస్టు సిద్ధాంతానికి కట్టుబడి గొప్ప నేత అనంతరామ శర్మ అని కొనియాడారు. తీవ్ర వయోభారంలోనూ ఆయన ఈ నెల 13వ తేదీన జరిగిన భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగి ంచుకున్నారని పేర్కొన్నారు. అనంతరామ శర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో ఉమ్మడి నల్గొండ డెస్క్ ఇన్‌చార్జి వరుణ, సూర్యాపేట డివిజన్ ఎడివిటి ఇన్‌చార్జి మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి, విలేఖరులు జహంగీర్, సైదులు, లింగస్వామి,మహేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి టీజేఎస్ మద్దతు

- తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు గట్ల రమా శంకర్

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 27న జరగనున్న వరంగల్ నల్గొండ ఖమ్మం శాసనమండలి ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు తెలంగాణ జన సమితి పార్టీ మద్దతు ఇస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్దతు ఇవ్వాలని తెలంగాణ జన సమితి పార్టీకి లేఖ రాసిన నేపథ్యంలో అభ్యర్థికి మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాల పాలనలో విధ్వంసం సృష్టించి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి చావు దెబ్బ తిన్న బీఆర్ఎస్‌ను ప్రజలు విశ్వసించారని తెలిపారు. ఎప్పటికప్పుడు తెలంగాణ ఏర్పాటు పై విషం కక్కుతూ పదేండ్ల పాలనలో ఏ ఒక్క విభజన హామీ నీ నెరవేర్చనీ బీజేపీ ఓడించడానికి కాంగ్రెస్‌కి మద్దతు ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టబద్రులు కాంగ్రెసు పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ గౌడ్, లీగల్ సెల్ జిల్లా కోకన్వీనర్ వీరేష్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూర గోపి, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, మన్సూర్ నాయక్, యాకోబురెడ్డి పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈ నెల 24 శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరై సమీక్ష సమావేశం పాల్గొనాలని ఆయన తెలిపారు.



జూన్ 3 నుండి టెన్త్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి 13 వరకు ఉదయం 9:30 నుండి 12:30 వరకు నిర్వహించడం జరుగుతాయని డి ఈ ఓ అశోక్ గురువారం ఒక పనిలో తెలిపారు. జిల్లాలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని హుజూర్‌నగర్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రానికి 254 మంది విద్యార్థులు హాజరు అవుతారని, సూర్యాపేటలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పరీక్ష కేంద్రానికి 217 మంది విద్యార్థులు హాజరు అవుతారని, పరీక్ష కేంద్రాల లోపలికి సిబ్బంది కి,విద్యార్థులకి, చీఫ్ సూపరిటీడెంట్ కూడా సెల్ ఫోన్ ప్రవేశం లేదని తెలిపారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి చైర్మెన్ శుభాకాంక్షలు



నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు & సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి గురువారం హైదరాబాదులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న ప్రాంతాల అభివృద్ధి కోసం సహాయం చేయాలని కోరారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు చిర్ర శ్రీనాథ్ గౌడ్, కొమ్ము శ్రీను, రవి, సురేందర్, విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సబ్సిడీపై విత్తనాలు పంపిణీకి సిద్ధం

నవతెలంగాణ-నకిరేకల్

పచ్చిరొట్ట ఎరువులు అయినా జనుము జీలుగా విత్తనాలు సబ్సిడీపై పంపిణీకి తాటికల్ పిఎసిఎస్ కార్యాలయంలో సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి జానీ మియా తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జీలుగ 30 కేజీ ల బ్యాగ్ రూ .1116, జనుము 40 కేజీ ల బ్యాగ్ రూ .1448 లభిస్తుందని తెలిపారు అవసరం ఉన్న రైతులు భూమి పాస్ బుక్ జీరాక్స్, ఆధార్ కార్డు జీరాక్స్ తీసుకొని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

నేడు మాదిగ సంఘాల మహాకూటమి సమావేశం

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేడు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాదిగ సంఘాల మహాకూటమి ముఖ్యుల సమావేశం నిర్వహిస్తున్నట్లు మహాకూటమి నాయకులు పోలేపల్లి ఉదయ్ కుమార్, పోకల రవి కుమార్ మంద శ్రీను తెలిపారు గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు మాదిగ సంఘాల మహా కూటమి చైర్మన్ పోకల కిరణ్ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని దళిత బహుజనులు అత్యధికంగా తరలిరావాలని పిలుపునిచ్చారు తెలంగాణ ఉద్యమంలో మాదిగ ఉప కులల విద్యార్థులు ఎంతోమంది అమరులయ్యారని గత ప్రభుత్వం మాదిగ ఉప కులాలను మోసం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు బొంగరాల వెంకటయ్య,మహాకూటమి జిల్లా నాయకులు తలకొప్పుల సైదులు,అలంపల్లి నాగేశ్వరరావు, గూడపూరి కిరణ్, ఎద్దు ప్రవీణ్, సురేష్,చింతల చేరి మురళి, పరంగి సురేష్,నూకపంగా సైదులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పీఏసీఎస్ చైర్మన్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి గురువారం మంత్రుల నివాసంలోని ఆయన ఇంటికి వెళ్లి మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

- రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నించే తీన్మార్ మల్లన్నను ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా విద్యావంతులు, నిరుద్యోగులు, మేధావులు మెదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేకువ జామున గురువారం స్థానిక మినీ ట్యాంక్ బండ్, ఎస్వీ డిగ్రీ కళాశాల మైదానం, పబ్లిక్ క్లబ్‌లో వాకర్స్‌ను, క్రీడాకారులను ఆయన కలిసి ఓటు అభ్యర్ధించి మాట్లాడారు. ప్రభుత్వంలో సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రశ్నించాడన్నారు. నిరుద్యోగుల పక్షాన, ఉద్యోగుల పక్షాన పోరాడి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అవుతాడని అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉద్యోగాల క్యాలెండర్ను సమర్థవంతంగా అమలు చేయగల తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న,డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, నాయకులు నేరెళ్ల మధు, వల్దాస్ దేవేందర్, నిమ్మల వెంకన్న, గాయం కరుణాకర్ రెడ్డి,తండు శ్రీనువాసు, స్వామి నాయుడు, ఈర్ల వాసు, యాట వెంకన్న పోల గాని కృష్ణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ :పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ హుజూర్‌నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లక్కవరం, అంజలిపురం, అమరవరం,



మర్రిగూడెం గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. పెద్దల సభలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలుకు పట్టభద్రులైన మేధావులు, కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు జగదీష్‌రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ విజయ్‌యాదవ్, ముఖ్య కాంగ్రెస్ నాయకులు చక్కర వీరారెడ్డి, సైదులు, చామకూరి గురుపాదం, వీరనాగిరెడ్డి, గురువారెడ్డి, అజ్మతుల్లా, ముఖ్య కార్యకర్తలు, పట్టభద్రులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : నిత్యం ప్రజల సమస్యలపై తన గలం, కలం ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీసి ప్రశ్నిస్తూ ప్రజలకు అండగా నిలిచిన జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తూముల సురేష్‌రావు అన్నారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో గురువారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో రోజులు జైలు జీవితం అనుభవించినా.. 70 దొంగ కేసులను తనపై నమోదు చేసినా తీన్మార్ మల్లన్న వెన్ను చూపలేదని అన్నారు. కాంగ్రెస్ బలపరచిన పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, అన్ని వర్గాల ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యం బ్రతకాలన్నా, రాజ్యాంగం అమలు జరగాలన్న కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.

మంత్రి కోమటిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్

రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ కలిసి బొకేన్ అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

తాటికల్ వృద్ధాశ్రమంలో అన్నదానం

మండలంలోని తాటికల్ గ్రామ శివారులో గల లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో మంత్రి కోమటిరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు యూసుఫ్, వంటపాక నక్షత్, చనగాని రాజశేఖర్, పందిరి సతీష్, వంటపాక యాదగిరి, నల్గొండ మహేష్, దాసరి చంద్రయ్య, ఏర్పుల రవి, దైద సురేష్, చనగాని నాగరాజు, నల్లగొండ సాయి, ప్రవీణ్, రాజు, రాపోలు సాయి పాల్గొన్నారు.

కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-చండూరు

పార్టీ కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం బోడంగిపర్తి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు చనిపోయిన మాజీ ఎంపీటీసీ బొమ్మరగొని రామలింగయ్య మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వచ్చిన 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు పాటల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు కట్కూరి సత్తయ్య, మండల నాయకులు పందుల.బిక్షం, చనగాని వెంకన్న ,వరికుప్పల సురేష్, వర్కలా అంబేద్కర్,కార్యదర్శి, పప్పుల.రామలింగయ్య, ఒట్టికోటి శ్రీను, ఉపాధ్యక్షులు, రీవెల్లి నరేష్, వరకాల శంకరయ్య, దొటి నిరంజన్, సత్తార్, మహేష్, పాల్గొన్నారు.

తాటి చెట్టుపై నుండి పడిన గీత కార్మికుడు

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రమాదవశాత్తు తాటి చెట్టుపైనుండి కింద పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన ఘటన తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామ ప్రజలు బంధుమిత్రులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో పాలకుర్తి యాదయ్య(52) రోజువారీగా తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకు జారీ తాటిచెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలైన యాదయ్యను తుంగతుర్తి ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద గౌడ కుటుంబాన్ని పోషించే వ్యక్తి తీవ్ర గాయాలు కావడంతో వారు కంటతడి పెడుతూ ప్రభుత్వం మాకు సహాయ సహకారాలు అందించాలని వేడుకుంటున్నారు. యాదయ్యకు భార్య కుమారుడు, కూతురు ఉన్నారు.

పీఎం రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వివిధ రంగాలలో ప్రతిభ చాటిన బాల బాలికలకు 2024వ సంవత్సరంలో అంధిచనున్న ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు జులై 31, 2024 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి, మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ అధికారి వి.వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అవార్డ్‌కు మెడల్, సర్టిఫికేట్ ఇతర గిఫ్ట్‌లు ఉంటాయి అని, ఈ అవార్డుల కోసం 05 నుంచి 18 ఏళ్లలో గా ఉన్నవారు అర్హులని తెలిపారు. ఇన్నోవేషన్, సోషల్ సర్వీస్, ధైర్య సహసాలు, పాండిత్యం, క్రీడలు, కళలు, సాంస్కృతిక కళలు వంటి సేవ రంగాలో ప్రావీణ్యం కలిగి ఉండాలన్నారు. ఆన్ లైన్‌లో నేషనల్ అవార్డు పోర్టల్ https://awards.gov.in దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తరువాత సంభంధిత పత్రాలను సంక్షేమ శాఖ కలెక్టరేట్, సూర్యాపేట కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

చెరువు శిఖం కబ్జా చేస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

- చెరువు సంఘం అధ్యక్షులు కందరబోయిన వీరస్వామి

నవతెలంగాణ-కోదాడరూరల్



చెరువు శిఖం భూములను కబ్జా చేస్తే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చెరువు సంఘం అధ్యక్షులు కందరబోయిన వీరస్వామి హెచ్చరించారు. గురువారం కొంతమంది కోదాడ పెద్ద చెరువు శిఖం భూములలో చెరువులో ఉన్న మట్టిని చెరువు శకం భూములలో పోసిన సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆయన మాట్లాడారు. 145 సర్వే నెంబర్‌లో 742 ఎకరాలు విస్తీర్ణం చెరువు ఉండాలి. ప్రస్తుతం 450 ఎకరాలు మాత్రమే ఉన్నది. ఈ విధంగా చెరువు శిఖం భూములలో మట్టి పోసుకుంటూ పోతే చెరువు ఇంకా ఏమీ ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఉన్న మట్టిని చెరువుకు కట్ట పోస్తామని తెలిపారు. మాజీ సర్పంచ్ సత్తిబాబు హయాంలో చెరువు అలుగు ను అడుగు తగ్గించడం వలన 600 ఎకరాలకు పైగా ఉండాల్సిన చెరువు ప్రస్తుతం 400 ఎకరాలకు చేరిందని తెలిపారు. ఈ విధంగా శిఖం భూములు కబ్జా చేస్తే అలుగును ఒక అడుగు పెంచుతామని తెలిపారు.



రాకేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ యువనేత నల్లమోతు సిద్ధార్థ నాయకులు అన్న భీమోజు నాగార్జున చారి కోరారు. గురువారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 27న జరగనున్న ఎమ్మెల్సీ పట్టుభద్రుల ఉప ఎన్నికలో వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విశ్రాంత ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పశ్య శ్రీనివాస్ రెడ్డి, గుడిసె దుర్గా ప్రసాద్, రఘుమా రెడ్డి, వల్లపు రామస్వామి, వీరా నాయక్, ఎం.డి షోయబ్, ఘంట శ్రవణ్ రెడ్డి, పందిరి వేణు, గుండెబోయిన చందు యాదవ్, మౌజం అలీ, హబీబ్, దయాకర్ రెడ్డి, అలుగుబెల్లి వెంకట్, తీరాందాస్ విష్ణు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | మే 24, 2024 | www.navatelangana.com

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని పైళ్ల ప్రచారం



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రులు ఎన్నికల్లో భాగంగా భువనగిరి పట్టణంలో బ్యాంక్ ఉద్యోగస్తులను, డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులను కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భువనగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ ఇబ్రహీం, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, మండల అధ్యక్షుడు జనగాం పాండు, డాక్టర్ జడల అమరేందర్, కొలుపుల అమరేందర్, అనబోయిన ఆంజనేయులు, చింతల కిష్టయ్య, రచ్చ శ్రీనివాస్, నీల ఓంప్రకాష్ గౌడ్, అజీమ్, పంగరెక్కల స్వామి, సూరజ్, బబ్లూ, సుభాష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గడ్డమీది జనార్ధన్‌కు ఘన నివాళి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని శర్బనాపురం గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకుడు గడ్డమీది జనార్ధన్ అనారోగ్యంతో గురువారం మరణించగా సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో మృతదేహానికి పుల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య మాట్లాడుతూ జనార్ధన్ పార్టీ కోసం అహర్నిశలు పని చేశారన్నారు. నివాళులర్పించిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుగ్గ నవీన్, శాఖ కార్యదర్శి కారె రాజు, నాయకులు సిరిగిరి స్వామి, బుగ్గ ఎర్రయ్య, సూదగాని నరేందర్, రామచర్ల సిద్ధులు, అంగడి నగేష్, సూదగాని శ్రీనివాస్, అంగడి లక్ష్మి, డివైఎఫ్ఐ నాయకులు సూదగాని మల్లేష్, బుగ్గ ప్రవీణ్, సూదగాని నవీన్, సైదాపురం ప్రశాంత్, గడ్డమీది ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

కార్మిక ఉద్యమ నాయకులు పెన్నా అనంతరామ శర్మ

- నివాళులు అర్పించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్





నవతెలంగాణ-భువనగిరి

ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్మిక ఉద్యమ నాయకులు, వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులు పెన్నా అనంతరామ శర్మ అని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. గురువారం సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా కార్యాలయంలో పెన్నా అనంతరామ శర్మ పార్థీవదేహానికి సీపీఐ(ఎం) జిల్లా నాయకత్వం పూలమాలవేసి అరుణాంజలి ఘటించింది. అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా కార్మిక ఉద్యమాలను అనేకం నిర్వహించారన్నారు. భౌతికంగా దూరమైనా వారి ఆశయాల కోసం సీపీఐ(ఎం) నాయకత్వం అనునిత్యం ప్రజా పోరాటాల్లో ఉండాలని అన్నారు. శర్మ మరణం పార్టీ ఉద్యమానికి, భావితరాలకు తీరని లోటని వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో వారి ఆశయాల కోసం ముందుండాలని వారు అన్నారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: పెన్నా అనంత రామ శర్మ నిజమైన ప్రజానాయకుడని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సభ్యులు ఎండి. పాష అన్నారు. గురువారం నల్లగొండలో శర్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శర్మ ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కీలకపాత్ర వహించారన్నారు. కార్యకర్తలను గుర్తించడంలో సైద్ధాంతిక అవగాహన కల్పించడంలో అందవేసిన చేయి నిర్మాణయుతంగా పనిచేసే విధంగా కార్యకర్తలను తయారు చేశారన్నారు. పిట్టంపల్లి గ్రామ సర్పంచ్ గా రెండు దశాబ్దాలుగా ప్రజలకు తలలో నాలికగా ఉన్నారన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సిఐటియు నిర్మాణంలో విశేష కృషి చేశారన్నారు. శర్మ మరణం కార్మిక వర్గానికి, పేద ప్రజలకు ఒక సిద్ధాంతం నిబద్ధతగల సీపీఐ(ఎం)కి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నారాయణపురం మండల కార్యదర్శి దోడయాదిరెడ్డి నల్గొండ జిల్లా నాయకులు భువనగిరి జిల్లా నాయకులు పాల్గొన్నారు.



స్వర్ణగిరిలో ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ అధికారుల పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి పట్టణము రహదారిలోని పగిడిపల్లి వద్ద ఉన్న స్వర్ణగిరి వెంక టేశ్వరస్వామి ఆలయాన్ని ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ ఎం సుమన్ కళ్యాణ్ మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి ఆకస్మికంగా సందర్శించారు. ఆలయంలో అన్నప్రసాదాలు తయారు చేసే విభాగాలను పరిశీలించారు. ప్రసాదాలు తయారుచేసే వారికి యాజమాన్యానికి పలు సూచనలు చేస్తూ ప్రసాదాలు తయారు చేసేవారు పరిశుభ్రంగాను తలకు టోపీ, చేతులకు గ్లౌజెస్, మూతికి మాస్కు పెట్టుకుని తయారు చేయాలని సూచించారు. అదేవిధంగా తయారు చేసే గది శుభ్రంగా ఉంచాలని ప్రతిరోజు గదులను శుభ్రం చేస్తూ ఉండాలని ఎలుకలు, బొద్దింకలు మొదలగు కీటకాలు లోపలికి రాకుండా అవి విస్తరించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏరోజు ప్రసాదాలు ఆరోజే చేసి విక్రయించాలని తెలియజేశారు. వాటికి సరి అయిన కవర్లు పెట్టాలన్నారు. ప్రసాదానికి వినియోగించే ముడి సరుకులను ఏఫ్ఎస్ఎస్ఏఐ పొందినవిగా గుర్తించి వాటిని వినియోగించాలని సూచించారు. ఎప్పటికప్పుడు వినియోగించే ఆహార పదార్థాల ఎక్స్‌పైరీ డేట్‌ను కూడా గమనించాలని తెలియజేశారు. ప్రజలకు అందించే ఎలాంటి ఆహార పదార్థాలైనను శుభ్రంగా ఆరోగ్యవంతంగా ఉండేటట్లు చూసుకోవాలని యాజమాన్యానికి సూచించారు.

మంత్రి కోమటిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-భువనగిరి

ఆ ర్ అ ం డ్ బీ సినిమాటోగ్రఫి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్‌లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలు పుష్పగుచ్ఛం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

'చామల కిరణ్ గెలుపు ఖాయం'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు ఖయమని ఆలేరు టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి ఖలీల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నేతృత్వంలో బోనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు పని చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల లో కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో గెలిచి ప్రధానిగా రాహుల్ గాంధీ ప్రమాణ స్వీకారం చేస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు.

మృతుని కుటుంబానికి సాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన భోగా శ్రీనివాస్ కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మరణించగా.. వారి కుటుంబాన్ని గురువారం సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ బొట్ల సంపత్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల్ని పరామర్శించి యాభై కిలోల బియ్యం తక్షణ సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తేరాల శంకర్, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి అంకం రాజు, గడ్డం సందీప్, వాసం కిషోర్, ములుగు రాజు, మాస పేట రాజు, అంకిరెడ్డి శీను పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పనుల పరిశీలన

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

అమ్మ ఆదర్శ పాఠశాల పద్దు నుండి పాఠశాలల్లో మౌలిక వసతులు, త్రాగునీరు, విద్యుత్ సరఫర తదితర పనులు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాదగిరిగుట్ట, పెద్ద కందుకూరు పాఠశాలలను ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి సందర్శించి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నవీన్ కుమార్, పూర్ణచంద్రరావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మున్సిపల్ లోని5వ వార్డుకు చెందిన ఆలేటి ఎల్లయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందాగా, గురువారం ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య వస్పరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50కేజీల బియ్యం కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేటి బాలకిషన్, ఆలేటి అజయ్ కుమర్,ఆలేటి సిద్దులు,ఆలేటి రవి, కాలానివాసులు పాల్గొన్నారు.

కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జూన్ 4వ తేదీన భువనగిరి పార్లమెంట్ కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లకు సూచించారు. గురువారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన భువనగిరి పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, నోడల్ అధికారులతో సమావేశమై పార్లమెంట్ కౌంటింగ్ కోసం చేపట్టే ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. కౌంటింగ్ కమ్యూనికేషన్ ప్లాన్, కౌంటింగ్ ఏజెంట్ల నియామకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఏర్పాట్లు, సీల్ వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కంప్యూటర్స్, స్కానర్స్, ప్రింటర్స్, స్టేషనరీ, కౌంటింగ్ సెంటర్లో కావలసిన వసతులు, ఫర్నీచర్, త్రాగునీరు, టిఫిన్, భోజన తదితర ఏర్పాట్లను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పక్కాగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి బెన్ షాలోమ్, భువనగిరి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ అమరేందర్, ఆలేరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె గంగాధర్, మునుగోడు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి సుబ్రహ్మణ్యం, నకిరేకల్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పూర్ణచందర్, తుంగతుర్తి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బిఎస్ లత, జనగాం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి కొమరయ్య, ఇబ్రహింపట్నం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె అనంతరెడ్డి, నోడల్ అధికారులు, ఎంకోర్ ఆపరేటర్స్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్లు !



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

తాము సంతకాలు పెట్టకుండానే తహశీల్దార్ కార్యాలయం వారు తమ భూమిని వేరే వారి పేరు మీదికి రిజిస్ట్రేషన్ చేశారని, మండలంలోని లచ్చమ్మ గూడెం గ్రామానికి చెందిన మండడి సుమన్, సాక్షులుగా ఉన్న మండడి అమరేందర్ రెడ్డి ఆరోపించారు. మండలంలోని లచ్చమ్మ గూడెం గ్రామానికి చెందిన మండడి సుమన్ మండడి గోవర్ధన్ రెడ్డిలు లచ్చమ్మ గూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెం.26లో మండడి గోవర్ధన్ రెడ్డికి చెందిన 1.10 ఎకరాల భూమిలో మండడి సుమన్ కబ్జాలో ఉన్నారు. మండడి సుమనుకు చెందిన సర్వేనెం.37లో 1.10 ఎకరాల్లో మండడి గోవర్ధన్ రెడ్డి కబ్జాలో ఉన్నారు. రికార్డు ప్రకారంగా ఎవరికి ఉండాల్సిన సర్వేనెం భూమిని వారు ఎక్స్చేంజ్ చేసుకునేందుకు గ్రామస్తుల సమక్షంలో ఒప్పందం కుదుర్చుకొని స్లాట్ బుక్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఈనెల 18న తాసిల్దార్ కార్యాలయానికి వచ్చారు. ఇరుపక్షాల వారు బయోమెట్రిక్ పూర్తి చేసి ఫోటోలు దిగారు. తహశీల్దార్ అందుబాటులో లేని కారణంగా 20వ తారీకుకు వాయిదా వేసుకున్నారు. 20వ తారీకు వచ్చేసరికి తమ సంతకాలు ఫోర్జరీ చేసి ఉన్నాయని మండడి సుమన్, సాక్షిగా ఉన్న అమరేందర్ రెడ్డి ఆరోపించారు. డాక్యుమెంట్ బయటకి ఇవ్వడం వల్లనే తమ సంతకాలు ఫోర్జరీ చేశారని మండడి సుమన్ మండడి అమరేందర్ రెడ్డి గురువారం తాసిల్దార్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఫోర్జరీ సంతకాలతో చేసిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని కోరారు. తమ సంతకాలను ఫోర్జరీ చేసిన వారిపై కేసు నమోదు చేయాలన్నారు.

కేసు నమోదు చేయిస్తా: తహశీల్దార్ కృష్ణ

బాధితుల ఆరోపణ మేరకు ఫోర్జరీ కేసు నమోదు చేయిస్తానని, నిజ నిర్ధారణ పోలీసులే చేస్తారని తహశీల్దార్ కృష్ణ అన్నారు. ఇంత పెద్ద వ్యవస్థలో చిన్న చిన్న లోపాలు జరిగే అవకాశం ఉందన్నారు.

గ్యాస్ కొరతతో వినియోగదారుల ఇబ్బందులు



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీలో గత 15 రోజులుగా గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గురువారం గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం ముందు పలువురు వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకుని 15 రోజులు అవుతున్నా తమకు సిలిండర్లు అందడం లేదని వినియోగదారులు వాయిల్లాపెల్లి గ్రామానికి చెందిన జనుకల వెంకన్న, కడప గండి తండా కు చెందిన రఘు, గంగ మూల తండాకు చెందిన రామకోటి లతోపాటు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. తాము చేసుకున్న బుకింగ్ క్యాన్సిల్ అయింది తప్ప తమకు రీఫిల్ సిలిండర్ అందడం లేదని పోతున్నారు. సంబంధిత అధికారులు జోక్యం తీసుకొని రీఫిల్ సిలిండర్లు అందుబాటులో ఉండేటట్లు చూడాలని కోరుతున్నారు. భారతీయ సైజెన్సీలో ఏజెన్సీ ఒకరి పేరు మీద నిర్వహణ మరొకరు చేపడుతున్నట్లు వినియోగదారుల ఆరోపిస్తున్నారు. ఏజెన్సీలో రీపిల్ సిలిండర్లు అందుబాటులో ఉండకపోయినా బ్లాక్‌లో దొరుకుతున్నాయని పలువురు వినియోగదారుల ఆరోపిస్తున్నారు.

15 రోజుల నుంచి తిరుగుతున్న: జినుకల వెంకన్న వినియోగదారుడు వాయలపల్లి

భారత్ గ్యాస్ రీఫిల్ సిలిండర్ కోసం వాయులపల్లి నుంచి నారాయణపురం 15 రోజుల నుంచి రోజు తిరుగుతున్న సిలిండర్లు అందుబాటులో ఉండడం లేదు. ఏజెన్సీ నిర్వాహకులు సరైన సమాధానం చెప్పడం లేదు. ఖాళీ సిలిండర్ అయిన ఇక్కడ పెట్టుకోమని అడిగితే పెట్టుకోవడం లేదు. తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బ్లాక్‌లో దొరుకుతున్నాయి. అధికారులు వెంటనే జోక్యంచేసుకుని సిలిండర్లు అందుబాటులో ఉండేటట్లు చూడాలి.

ఎప్పుడూ సిలిండర్లు ఉండవు: వినియోగదారుడు రఘు కడప గండి తండా

భారత్ గ్యాస్ ఏజెన్సీలో సిలిండర్లు ఎప్పుడూ అందుబాటులో ఉండవు. వారం రోజుల కిందట బుక్ చేసుకున్న బుకింగ్ క్యాన్సిల్ అయిపోయింది. సిలిండర్లు దొరకడం లేదు వంటకు ఇబ్బంది అవుతుంది. పది కిలోమీటర్ల నుంచి వచ్చి పోవడం తప్పితే సిలిండర్ దొరకడం లేదు. అధికారులు సిలిండర్లు అందుబాటులో ఉంచాలి లేదంటే ఏజెన్సీని మార్చాలి.

గాలులు, వర్షంతో విద్యుత్ పోతే ఇంత రాద్ధాంతమా ?

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-భువనగిరి

ప్రకృతి వైపరీత్యాల కారణంగా గాలివర్షంతో విద్యుత్‌కు అంతరాయం కలిగితే ప్రతిపక్ష బీఆర్ఎస్ రాద్ధాంతం ఎందుకు చేస్తుందో అర్థం కావడం లేదని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా ఏరియా ఆసుపత్రి సందర్శించారు. విద్యుత్‌కు అంతరాయము జనరేటర్ వెంటనే ప్రారంభం కాకపోవడానికి కారణాలు తెలుసుకున్నారు. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూడాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో రెండుసార్లు విద్యుత్‌కు అంతరాయం కలిగిందని కానీ ఏనాడు తము ఆందోళన చేయలేదన్నారు. ప్రకృతి వైపరీత్యానికి కారణం ఎవరు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేటీఆర్, హరీష్ రావులకు అన్నీ తెలిసినా దీనిపై మాట్లాడటం విచారకరమన్నారు. రోగులతో మాట్లాడి అందుతున్న సేవలను తెలుసుకున్నారు. అతని వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ చైర్మెన్ జహంగీర్ పాల్గొన్నారు.

నేటి నుండి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 24 నుండి మూడో తేదీ వరకు ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం, తిరిగి మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు ఇంటర్ రెండవ సంవత్సర పరీక్షలు నిర్వహించబడతాయి. జిల్లాలో మొత్తం 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. బస్సులు ఏర్పాటు మార్మూల ప్రాంతాల నుండి పరీక్షల నిమిత్తం వచ్చే విద్యార్థులకు పరీక్ష కేంద్రాలకు సకాలంలో తీసుకోవచ్చు పరీక్ష అనంతరం వారిని తిరిగి వెళ్లేలా బస్సులు ఏర్పాటు చేశారు పోస్టల్ శాఖ పరీక్ష జవాబు పత్రాలను ప్రోటోకాల్ ప్రకారం తరలించనున్నది.

కలెక్టర్ సమీక్ష.. ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల పై జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే ప్రత్యేక సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. విద్య, వైద్య ఆరోగ్య ,ఆర్టీసీ, రెవెన్యూ, పోలీస్, పోస్టల్ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు వారికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లను చేయాలని సూచించారు.

దశరథను పరామర్శించిన జర్నలిస్టులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలోని బహదూర్పేట్‌లో సీనియర్ పాత్రికేయులు జంపాల దశరథ భార్య, జంపాల సుజాత ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందగా, స్థానిక జర్నలిస్టులు గురువారం ఇంటి వద్ద మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల కుటుంబాలకు విద్యా వైద్య ఆరోగ్యపరమైన అంశాలలో చేయూతను అందించాలని విజ్ఞప్తి చేశారు. దశరథ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో జర్నలిస్టులు, టిడబ్ల్యూ జేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు ఎలుగల కుమారస్వామి, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి షానుర్ బాబా, జిల్లా ఉపాధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు, జర్నలిస్టు శ్రవణ్, స్థానికులు జంపాల శ్రీనివాసు , ఇసాక్, గంధ మల్ల యాదగిరి, దయ్యాల సంపత్ పాల్గొన్నారు.

అధ్యాపకుల తాత్కాలిక నియామకం

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

భువనగిరి సీఎస్ఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల తాత్కాలిక నియామకం పూర్వ విద్యార్థుల సహకారంతో నియమించడానికి నిర్ణయించడం జరిగిందిన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం సమావేశం మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కో-కన్వీనర్ కొలుపుల వివేకానంద మాట్లాడుతూ నలుగురు తాత్కాలిక అధ్యాపకులను నియమకానికి పూర్వ విద్యార్థులు, సంతోష్ రెడ్డి వాకర్స్ క్లబ్ సహకరించడం అభినందనీయం అన్నారు. అధునాతన కలర్ కరపత్రల ప్రచురణ డాక్టర్ రాజ్ కుమార్ సహకారంతో ప్రచురించారని తెలిపారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు ఎశాల అశోక్, శేక్.హమీద్ పాశ, మద్ది వెంకట నరసింహారెడ్డి, గొట్టుపర్తి బాలరాజు, రఘుబాబు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించండి: కుంభం

నవతెలంగాణ-భువనగిరి

పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కుంభం అనిల్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు గురువారం పట్టణంలో బార్ అసోసియేషన్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ జాగృతి డిగ్రీ కళాశాలతో పాటు పలుచోట్ల పట్టభద్రులను కలిసి ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు, వైలెన్స్ బ్యాంక్ డైరెక్టర్ చల్లగురుగుల రఘుబాబు, నాయకులు కుక్కదుగా సోమయ్య ,పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి అధికారుల నిర్లక్ష్యం

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మూడు జనరేటర్లు సౌకర్యం ఉన్నా.. బుధవారం రాత్రి విద్యుత్ నిలిచిపోవడంతో చీకటిలోనే రోగులకు చికిత్స చేసే పరిస్థితి వచ్చింది. డీజిల్ లేకపోవడంతో జనరేటర్లను వాడటం లేదు. ఆస్పత్రి అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయి. భువనగిరి ఏరియా ఆసుపత్రిలో అంధకారంలోనే వైద్యం అందించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆస్పత్రి అధికారుల నిర్లక్ష్యం విడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమా ఆటోగ్రాఫి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి 61వ జన్మదినం సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రోత్నక్ ప్రమోద్ కుమార్ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గర్భిణులకు డ్రై ఫ్రూట్స్, పండ్లు, బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్ కౌన్సిలర్లు ఈరపాక నరసింహ, కైరంకొండ వెంకటేష్, వడ్చర్ల లక్ష్మి కృష్ణ యాదవ్, బెండే లాల్ రాజ్, చల్లగురువుల రఘుబాబు, పిట్టల బాలరాజ్ మాటూరి, బాలేశ్వర్, కాల్య స్వాతి నాగరాజు, డాకూరి ప్రకాష్, సోమ రవీందర్ రెడ్డి, మహేందర్, బిక్షపతి, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఎరుకల నాంచారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో ఎరుకల నాంచారమ్మ జాతరలో బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఇక్కడ నాంచారమ్మ శ్వాసత గుడి చైర్మన్ కుతాడి రాములన్న ప్రముఖ భువనగిరి న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షులు కుతాడి సురేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పయట శేఖర్, ఎరుకల సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు కుతాటీ యాదగిరి, కుతాటీ మహేష్, భాస్కర్, మల్లేష్, వెంకటేష్, సాయి పాల్గొన్నారు.

ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌను

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆలేరు పట్టణంలో గురువారం ఆలేరు పట్టభద్రుల ఎన్నికల ఇన్చార్జి పాడూరి కరుణ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్ల దగ్గరికి వెళ్లి బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు దాసరి మల్లేశం, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్స్ చిరిగే శ్రీనివాస్, ఆలేరు పట్టణ అధ్యక్షుడు నందగంగేష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శిలువడ్డేమాన్ నరేందర్, కళ్లెం రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జాంగిర్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికరి కృష్ణ,కుడి కాల మురళి, ఎలగందుల రమేష్, కటకం నందట, రాములు, సృజన్, సోమయ్య, సదానందం, సిద్దులు పాల్గొన్నారు.

నేడు విత్తన మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మోటకొండూర్

నేడు (24న శుక్రవారం) ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీలో నిర్వహించే విత్తన మేళాను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారులు రైతులను కోరారు. 16 పంటల్లో 67 రకాలకు చెందిన 12 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. హైదరాబాద్ లోని వర్సిటీ ఆడిటోరియంలో పాటు జగిత్యాల, పాలెం, వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ కేంద్రాల్లో, కృషి కేంద్రాల్లో మేళను అధికారులు నిర్వహిస్తున్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని పటేల్‌గూడెం గ్రామంలో గురువారం దుర్గమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి లభించాలని కోరుతూ గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, బాద్రుపేట మాజీ సర్పంచ్ కుళ్ళ నర్సిహ్మలు, గ్రామ శాఖ అధ్యక్షులు బంద్రు జహంగీర్,మాజిఉపసర్పంచ్ బంద్రు లక్ష్మి, ఆంజనేయులు, కుర్మసంగం అధ్యక్షులు మంగ అయిలయ్య, కుర్మ సంగం కార్యదర్శి జుకంటి అంజనేయులు, పోతు శ్రీను, లింగాల ఆంజనేయులు, వస్పరి ఆంజనేయులు, కూరకుల ఆంజనేయులు, గ్యార భాస్కర్, వెంటిక ఆంజనేయులు, కాల్వ నర్సిరెడ్డి, మంత్రి మహేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి గొంగిడి సునీత దంపతుల పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘం బహదూర్పేటలో మాజీ సర్పంచ్ జంపాల దశరథ, భార్య జంపాల సుజాత ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించగా, గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పరామర్శించారు. వారి వెంట ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్, కౌన్సిలర్ రాయపురం నరసింహులు, మాజీ సర్పంచ్ చింతకింది మురళి,ఆడెపు బాలస్వామి, పూల శ్రావణ్, కిషన్, జింకల భరత్, అజయ్, బాలరాజు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌లకు బకల్వాడి విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని బకల్వాడి ఉన్నత పాఠశాల విద్యార్థులు నేషనల్ మీట్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌లకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి తెలిపారు. చదువుల్లో ఉత్తమ ప్రతిభ చాటిన సిహెచ్. భవగ్ని, కె మేఘన, ఎస్.కె కాసిఫ్‌లు ఎంపిక అయినట్లు తెలిపారు. ప్రతిష్టాత్మకమైన ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ లకు బకల్వాడి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులంతా ఉత్తమ విద్యా బోధన చేయటం వల్లనే తమ పాఠశాల విద్యార్థులు ఈ స్కాలర్షిప్‌లకు ఎంపిక అయినట్లు తెలిపారు. ప్రతిష్టాత్మకమైన ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్లకు ఎంపిక అయిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. వెంకటేశ్వర్లు, కట్ల మధుసూదన్, కర్నాటి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

తీన్మార్ మల్లన్నకు ఏఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-దేవరకొండ

ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు ఏఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు అన్నారు. గురువారం స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించడం వల్ల విద్యావంతులు నిరుద్యోగులు ప్రజల పక్షాన, తెలంగాణలో సబ్బండ వర్గాల ప్రక్షాన ప్రశ్నించడాన్ని పోరాడటనికి మండలికి పంపించాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సూరిగి వినయ్, బొడ్డుపల్లి అర్జున్, సహాయ కార్యదర్శి ఎనిమల్ల సాయి, వట్టేపు శివకుమార్ రాజు, లక్ష్మణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిశీల భావాలతో పెరిగిన అనంతరామ శర్మ



- తుదిశ్వాస విడిచే వరకు సీపీఎంలోనే కొనసాగిన నాయకుడు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రగతిశీల భావాలతో పెరిగిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు పెన్నా అనంతరామశర్మ(90) మృతి చెందారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని రామగిరిలోని తన స్వగృహంలో వయోభారంతో బుధవారం రాత్రి 9 గంటలకు మృతిచెందారు. 1934వ సంవత్సరంలో నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం పిట్టంపల్లిలో గ్రామం లో పెన్నా సీతయ్య, పిచ్చమ్మలకు అనంతరామశర్మ జన్మించారు. చిన్ననాటి నుంచి ప్రగతిశీల భావాలతో పెరిగిన ఆయన నాటి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంటూ తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం వైపు మళ్లారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ కీలకపాత్ర పోషించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆయన 20వ ఏట కమ్యూనిస్టు పార్టీలో చేరి పూర్తికాలం కార్యకర్తగా మారారు. సీపీఐ(ఎం)లో కీలక నేతగా ఎదిగారు. అంతేకాక నల్లగొండ మండలంలోని దండంపల్లి గ్రామ సర్పంచ్‌గా రెండు దశాబ్దాలకు పైగా సేవలందించారు. సీపీఐ(ఎం) విస్తరణ కోసం నిరంతరం, అహర్నిశలు కృషి చేశారు. అదేవిధంగా రైతు, వ్యవసాయ, కార్మిక ఉద్యమా ల్లో కీలకభూమిక పోషించారు. సీపీఎంలో ఉద్యమ నిర్మాతలైన పీఎస్, మల్లు స్వరాజ్యం, నర్రా రాఘవరెడ్డిలతో పార్టీ వ్యవహారాలతో పాటు, పోరాటాల్లో కీలకంగా వ్యవహరించారు.సీపీఐ(ఎం) నల్లగొండ డివిజన్ కార్యదర్శి బాధ్యతలను నిర్వర్తించారు. అంతేకాకుండా రాష్ట్ర, జిల్లా కమిటీల్లో కీలక సభ్యుడిగా ఉన్నారు. బ్రాహ్మణ కుటుంబలో జన్మించిన ఆయన స్వాతంత్ర్య పోరాటం, సీపీఐ(ఎం) వ్యవహార, పోరాటాల్లో పాల్గొని అలుపెరుగని నాయకుడిగా ఎదిగారు. మలి వయస్సులో కూడా స్వాతంత్ర్య సమరయోధుల, పింఛన్ల కోసం పోరాటం నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల పింఛన్ల సంఘం కన్వీనర్‌గా ఆయన వ్యవహరించారు. నమ్ముకున్న కమ్యూనిస్టు సిద్ధాంతానికి చివరివరకు కట్టుబడి ఉన్నారు. ప్రజాస్వామ్యంపై అచంచెల విశ్వాసం ప్రదర్శిస్తారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో సీపీఐ(ఎం)ని బలోపితం చేస్తూ 1972 లో స్థాపించిన సీఐటీయూ యూనియన్‌కు సలహా దరుడిగా వ్యవహరించారు. బాంచెన్ దొరా నీ కాల్మొక్త అన్న చేతులతో బందుకులు పట్టించింది తెలంగాణ సాయుధ గెరిల్లా రైతాంగ పోరాటం. ఉమ్మడి కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వంలో జరిగిన పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, గ్రామాల్లో దొరలు,భూస్వాములు, పటేల్,పట్వారీ వ్యవస్థకు వ్యతిరేకంగా, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో తాను క్రియాశీలకంగా పాల్గొనడమే కాక ప్రజలను పోరాటాల వైపు కార్యోన్ముఖులను చేశాడు.చిన్న నాటి నుండి మార్క్సిజం వెలుగులో ఎర్రజెండా నాయకత్వన జరిగే అనేక పోరాటాలకు నాయకత్వం వహించాడు. నమ్మిన విలువలకు, సిద్ధాంతాలకు చివరి మజిలీ వరకు కట్టుబడి పనిచేసిన వీరుడు ఆనంతరామ శర్మ.



చిన్న వయసు నుండి ఎర్రజెండా వదలని నాయకుడు అనంత రామ శర్మ
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

ఆయన కుటుంబం వ్యతిరేకించిన చిన్న వయసు నుండి అనంతరామ శర్మ ఎర్రజెండాను వదలలేదు. నేను 1977 సంవత్సరంలో డీవైఎఫ్ఐ ద్వారా సీపీఐ(ఎం)లో చేరారు. బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన అనంతరామ శర్మ తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండా బాటలో నడిచారు. పోరాటంలో ముందున్నాడు. ఆయన మృతి చెందే వరకు ఎన్నో ఆటుపోటులు ఆటంకాలు ఎదుర్కొన్నారు. ఆయన పార్టీలో రాష్ట్ర కమిటీ సభ్యులుగా కుమ్మరి జిల్లాలో కార్యదర్శిగా పనిచేస్తూ కార్మిక సంఘాలకు సలహాలు సూచనలు అందించేవారు. ఆయన త్యాగాలు సేవలు మర్చిపోలేవి. రాజకీయ క్లాసులు నిర్వహిస్తూ కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు. ఆయన త్యాగాలు వృథా కావు. పార్టీలు వస్తుంటాయి.. పోతుంటాయి.. చివరికి మిగిలేది ఎర్రజెండే అనేవారు. మిర్యాలగూడ లో కార్యకర్తలపై దాడులు జరుగుతున్న క్రమంలో రక్షణ ఎలా తీసుకోవాలి సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలని పూర్తి సలహా ఇచ్చేవాడని పేర్కొన్నారు.



పూర్తిగా కార్మిక హక్కుల కోసమే పోరాటం
సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

అనంత రామ శర్మ పూర్తిగా కార్మికుల హక్కుల కోసమే పోరాటం చేశాడు. కార్మికులకు ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేవారు. 1988 సంవత్సరం లో విద్యార్థి నాయకుడిగా పని చేసిన సందర్భంలో వారితో నాకు పరిచయం ఏర్పడింది. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో ఆయన సీఐటీయూ జనరల్ సెక్రెటరీగా పనిచేశారు.2001లో చౌటుప్పల్ లో జరిగిన సభలో నాకు సీఐటీయూ పూర్తి బాధ్యతలు అప్పజెప్పారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో ఉద్యమాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరామ శర్మ అనారోగ్యంతో ఉన్నప్పటికీ మనం ఎల్లప్పుడూ ప్రజల్లోకి వెళ్లాలని చెప్పేవారు.1981 నుండి 2001 వరకు సుదీర్ఘకాలంలో సీఐటీయూ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేశారు. మరో ఐదు సంవత్సరాలు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. అనంత రామ శర్మ తో నాకు 40 ఏండ్ల అనుబంధం ఉంది.

రుద్రప్ప చెరువును పరిశీలించిన ఆర్డీవో

- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలోని రుద్రప్ప చెరువు ఆక్రమణకు గురవుతున్నదని తెలుసుకున్న ఆర్డీఓ జి.శ్రీనివాస రావు, తహసీల్దార్ ఎస్.హరిబాబు, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయక్ తమ సిబ్బందితో కలిసి సర్వే చేపట్టారు. ఇటీవల నవతెలంగాణలో రుద్రప్ప చెరువు ఆక్రమం గురవుతున్నట్లు కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే.... సుమారు 320 ఎకరాల మేర విస్తరించి ఉన్న చెరువు సుమారు 100 ఎకరాల వరకు ఆక్రమణకు గురైందని ప్రాథమిక అంచనా. కొంతమంది చెరువు శిఖంభూమి చదును పంట పొలాలుగా మారుస్తున్నారని తెలుసుకున్న అధికారులు నాలుగు సర్వే బృందాలుగా ఏర్పడి యుద్ధప్రాతిపదికన సర్వే చేస్తున్నారు. సర్వేలో ఇప్పటివరకు సుమారు 40 ఎకరాలు ఆక్రమణకు గురైందని తేలిందని ఆర్డీఓ శ్రీనివాస్ రావు, తహసీల్దార్ హరిబాబు తెలిపారు. రెవెన్యూ అధికారులు సర్వే చేయిస్తుండగా నీటిపారుదల శాఖ అధికారులు ఎవరు లేక పోవడం విశేషం. ఆర్డీఓ శ్రీనివాస్ రావు వెంటనే ఆ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫోన్ చేసి సర్వే జరుగుతుందని వెంటనే హద్దురాళ్ళు పాతించాలని ఆదేశించారు. అదేవిధంగా అలుగు పునర్నిర్మించాలని, గరిష్ఠ నీటిమట్టం (ఎఫ్టీఎల్) ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. చెరువులను ఖబ్జా చేస్తే సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. సర్వేలో ఆర్ఐ టీ.రామకృష్ణ, సర్వేయర్లు నాగార్జున, ఎండీ. ఖదీర్, సత్యనారాయణలు నిర్వహించారు. నెల క్రితం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాద్రిపాలెం శివారు చెరువు శిఖం ఖబ్జాకు గురవుతుండగా ఆర్డీఓ, తహసీల్దార్ సర్వే జరిపించి ఆక్రమణకు గురైన సుమారు 16 ఎకరాలను స్వాధీనం చేసుకుని హద్దు రాళ్ల పాతించారు.

ఆటోను ఢీ కొట్టిన డీసీఎం, ఆటో డ్రైవర్ మృతి

నవతెలంగాన- చిట్యాల టౌన్

ప్యాసింజర్ తో వెళ్తున్న ఆటోను డీసీఎం వెనుక నుండి ఢీకొట్టడంతో డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలోని వెలిమినేడ్ గ్రామంలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చిట్యాల గ్రామానికి చెందిన ఆవుల శ్రీశైలం (41) ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. గురువారం వెలిమినేడు నుండి చౌటుప్పల్ కు ప్యాసింజర్‌ను తీసుకు వెళుతున్న క్రమంలో హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం ఆటోను వెనుక నుండి ఢీకొట్టింది.దీంతో ఆటో డ్రైవర్ శ్రీశైలంకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. ఆటోలో ఉన్న మరొక ప్యాసింజర్ స్వల్పంగా గాయపడంతో చౌటుప్పల్లో చికిత్స పొందుతుంది. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే.లింగయ్య తెలిపారు.

ప్రతి ఒక్కరూ శాంతిని కలిగి ఉండాలి

నవతెలంగాణ-చింతపల్లి

ప్రతి ఒక్కరూ శాంతి సమాధానం కలిగి ఉండాలని బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని కురుమేడు, మాల్ వెంకటేశ్వర్ నగర్, చింతపల్లి తదితర గ్రామాల్లో జరుగుతున్నటువంటి బుద్ధ జయంతి ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బుద్ధుని యొక్క ఆలోచనలు ఆయన యొక్క ఆచరణలు మానవాళిలో ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, శాంతి,సమాధానం, అహింస బోధనలతో ఎలాంటి సమస్యనైనా సాధించవచ్చునని వారన్నారు. ప్రేమ, దయా,కనికరం ఉండాలని యువతని కోరారు. ఈ కార్యక్రమంలోవికలాంగుల జిల్లా అధ్యక్షుడు జిల్లా నరసింహ గౌడ్, కురుమేటి డాన్ శీను,ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య మాజీ సర్పంచ్ గౌని గీత జంగయ్య గౌడ్, నాదిరి శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ పెంటమల జంగయ్య, కొండ్రెడ్డి రాములు, రౌతు యాదయ్య, చిలువేరు జంగయ్య,పోలేమోని అయోధ్య,బుర్రి యాదయ్య గౌడ్, గౌని జైహింద్ గౌడ్,కురుమేటి రామకృష్ణ,పోలేమోని శేఖర్,గోరటి సాలయ్య, కురుమేటి డాన్ శీను, కురుమేటి అభిలాష్, గజ్జ అనిల్ గౌడ్, పెంటమళ్ళ శీను, యాచారం యాదయ్య, కాజా మైనుద్దీన్, గ్రామపంచాయతీ కార్మిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డిని శాసనమండలికి పంపించండి

- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని శాసనమండలికి పంపించాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కోరారు.గురువారం దేవరకొండ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రిటైర్డు ఉద్యోగుల సమావేశంలో మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధి రావాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలన్నారు. గత నాలుగు పర్యాయాలు లక్షల పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువ వేతనాలు, ఫిట్ మెంట్ 70 శాతానికి పెంచి, అంగన్వాడీలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, హెూంగార్డులకు,రిటైర్డు ఉద్యోగులకు పూర్తిస్థాయిలో సహకరించిన కేసీఆర్‌కు అండగా నిలవాలని కోరారు. సాధ్యం కానీ హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని బజార్‌లో నిలబెట్టాలంటే పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలన్నారు .బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి అని కోరారు. ఈ సమావేశంలో రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నర్సింహ, కార్యదర్శి చంద్రమౌళి,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ తూలిసిరామ్, లింగయ్య, బిచ్చయ్య,ముదిగొండ హరిదాస్,తదితరులు పాల్గొన్నారు.

ప్రేమేందర్ రెడ్డి గెలువు చారిత్రాత్మకం: ఈటెల రాజేందర్



నవతెలంగాణ-పెద్దవూర

జరగబోయే నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలువు చరిత్రాత్మకమవుతుందని బీజేపీ జాతీయ కార్యదర్శి ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం మండలం కేంద్రంలో రాఘవేంద్ర పంక్షన్ హాల్లో జరిగిన సాగర్ నియోజకవర్గ స్థాయి ఎంఎల్ సీ ఉపఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడారు. 35 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీకి ప్రజాప్రతినిధులు లేరని, అయినా కేంద్ర ప్రభుత్వం నిధులు తెచ్చి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసిందన్నారు. దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో దేశం అన్నీ రంగాలలో అభివృద్ధిని సాధించినదని అన్నారు. బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమిందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించడం ద్వారా శాసనమండలిలో నిరుద్యోగ సమస్యలపై పోరాడే అవకాశం లభిస్తుందని నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ఆయనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్‌వి గారడీ మాటలని, గ్యారెంటీ లేదని విమర్శించారు. అధికారం కోసం అబద్ధాలు ప్రచారం చేసి అడ్డదారులు తొక్కారన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు ప్రేమేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో లోక్‌సభ ఫలితాలలో బీజేపీ 12 సీట్లు గెలుచుకుంతుందని మళ్ళీ మూడవ సారి ప్రధాని మోదీనే అని అన్నారు. బీజేపీ నియోజకవర్గం ఇన్‌చార్జి కంకణాల నివేదితరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు నాగ వర్షిత్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జి శుభాస్ చంద్ర, వెంకటేష్, జిల్లా ఎంపీ అభ్యర్థి శానం పూడి సైదిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, ఎస్టి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు బాస్కర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, మహిళా మోర్చ నాయకులు శిరీష తదితరులు పాల్గొన్నారు.

సజావుగా తెలంగాణ ఎడ్ సెట్ పరీక్ష నిర్వహణ

- 29,463 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు
- ఎడ్ సెట్ 2024 పరీక్ష ప్రశ్న పత్రాల సెట్లను
- ఆవిష్కరించిన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఇన్చార్జ్ ఉపకులపతి నవీన్ మిట్టల్



ఎడ్ సెట్ పరీక్షా ప్రశ్న పత్రాల సెట్లను ఆవిష్కరించిన ఎంజీయూ ఇన్‌చార్జి ఉపకులపతి నవీన్ మిట్టల్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రెండవసారి తెలంగాణ ఎడ్సెట్ ను విజయవంతంగా నిర్వహించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం 79 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష రెండు విడతల్లో నిర్వహించారు. మొదటి విడత ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రెండవ విడత మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించారు. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 33,879 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా మొదటి విడతలో 16,321 మంది అభ్యర్థులకు గాను 14633 (86శాతం), రెండవ విడతలో 16,950 మంది అభ్యర్థులకు గాను 14,830 (87.49శాతం) మంది హాజరయ్యారు. మొత్తం 29,463 మంది అభ్యర్థులు (87శాతం) పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ఆచార్య తాళ్ల మృణాళిని , డా పి శంకర్ కోఆర్డినేటర్ ఎన్సిటిఈ మెంబర్ తెలిపారు. రెండు విడత పరీక్ష ప్రశ్న పత్రాల సెట్లను ఎడ్ సెట్ 2024 చైర్మెన్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి ఉపకులపతి నవీన్ మిట్టల్ఐఏఎస్, ఎడ్ సెట్ కమిటీ సభ్యులైన తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ఆచార్య ఆర్ లింబాద్రి, పూర్వ ఉపకులపతి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంఆచార్య గోపాల్ రెడ్డి కన్వీనర్ ఆచార్య తాళ్ల మృణాళిని, ఎంజీ యు రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య లక్ష్మీనారాయణ, ఎడ్యుకేషన్ డీన్ ఆచార్య రామకృష్ణ, పాలమూరు విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య లక్ష్మీకాంత్ రాథోడ్, ఎడ్ సెట్ కోఆర్డినేటర్ మరియు ఎన్‌సిటి ఈ నెంబర్ డా పి శంకర్‌లోతో కలిసి విడుదల చేశారు.

బీజేపీ, బీఆర్ఎస్ పట్టపద్రుల ద్రోహులు..ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ



బిజెపి ,బీఆర్ఎస్ పార్టీలు నిరుద్యోగులను, పట్టభద్రులను ద్రోహం చేసిన పార్టీలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగుల కోసం శ్రమించే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కారం ఇచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి,నిరుద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, యువజన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోర్ర రాంసింగ్,పట్టణ అధ్యక్షులు యూనిస్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శిరాన్ దాసు కృష్ణయ్య,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు తటిషెట్టి నర్సింహా, అంకం చంద్రమౌళి, నాయకులు హన్మంతు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వేడుకలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

జూన్ రెండవ తేదీన జరగబోయేటటువంటి కొండమల్లేపల్లి బొడ్రాయి ప్రతిష్ఠ మొదటి వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని బొడ్రాయి కమిటీ సభ్యులు కోరారు. గురువారం స్థానిక శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నందు ఆలయ కమిటీ, బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యుల సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ జూన్ రెండవ తేదీ నుంచి ఉదయం 5:45 నిమిషాల నుండి మొదలైతున్న వేడుకలు 9:45 గంటలకు నాభి శిల బొడ్రాయి పూజలు 10 గంటల నుంచి గ్రామ దేవతలకు పూజలు బోనాల వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కొండమల్లేపల్లి గ్రామ ప్రజలందరూ కూడా గమనించి వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మారం రవీందర్ రెడ్డి, కేసాని లింగారెడ్డి, కుంభం శ్రీనివాస్ గౌడ్, ఉట్కూరు వేమన్ రెడ్డి, పసునూరి యుగంధర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, నీలం లక్ష్మయ్య, అందుగుల ముత్యాలు, వసుకుల కాశయ్య, బొడ్డుపల్లి వెంకటయ్య, అర్చకులు ఆలయ, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పెన్నా అనంతరామ శర్మకు నివాళులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

స్వాతంత్ర సమరయోధులు, సీపీఐ(ఎం) సీనియర్ నేత కామ్రేడ్ పేన్న అనంతరామ శర్మకు గురువారం నల్లగొండ ఆ పార్టీ కార్యాలయంలో ఆపార్టీ నార్కట్‌పల్లి మండల కమిటీ సభ్యులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి గౌడ్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింత పల్లిబయన్న , దండు రవి, కృష్ణా రెడ్డి, కల్లూరి కంట మహేశ్వరం, నాగ రాజు, శంకర్,శ్రీను, లింగా స్వామి, తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్ : సీపీఐ(ఎం) సీనియర్ నాయకులుపెన్నా అనంతరామ శర్మ మృతిపట్ల ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అవిశెట్టి శంకరయ్య సంతాపం ప్రకటించారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనం వద్ద గల రామశర్మ భౌతిక కాయం పై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. పదవులను ఆశించకుండా నిస్వార్థంగా రాజకీయాలు చేసిన అనంతరామ శర్మ సేవలు మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల కార్యదర్శి అరూరి శ్రీను,మండల నాయకులు శీలా రాజయ్య, నారబోయిన శ్రీనివాసులు, ఐతరాజు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండడెస్క్ : సీపీఐ(ఎం) సీనియర్ నాయకులుపెన్నా అనంతరామ శర్మ మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ శాలిగౌరారం మండలం లో ఆ పార్టీ కార్యాలయంలో అనంతరామశర్మచిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల కార్యదర్శి చల కాని మల్లయ్య, మక్కా బుచ్చి రాములు, డెంకాల లింగయ్య,బల్లెం వెంకటయ్య, రాజు, మహేష్ కల్లూరి చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : సీపీఐ(ఎం) సీనియర్ నాయకులుపెన్నా అనంతరామ శర్మ మృతిపట్లఅనారోగ్యంతో మృతి చెందారు. గురువారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆయన చిత్రపటానికి ఆ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు . ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడారు ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బిచినేపల్లి ప్రకాశరావు, యాణాల క్రిష్టా రెడ్డి, గురు మహర్షి, చిన్న వెంకులు, ఒంటెపాకకృష్ణ, రాములు, పరమేష్, జమదగ్ని పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ బుద్ధుని బోధనను అనుసరించాలి

నవతెలంగాణ-చింతపల్లి

ప్రతి ఒక్కరూ బోధనలను అనుసరిం చాలని ఉత్తమ అవార్డు గ్రహీత తాజా మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలో న్యూట్రిషన్ పార్కులో తన కుమారుడు రాటకొండ గణేష్ మరణాంతం జ్ఞాపకార్థంగా బుద్ధ విగ్రహన్ని ఏర్పాటుచేసారు. న్యూట్రిషన్ పార్క్ లో ఏర్పాటుచేసిన గౌతమ బుద్ధుని జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక దీపం వేల దీపాలను వెలిగించినట్టుగానే, మన సంతోషం ఇతరుల సంతోషానికి కారణం కావాలి అని,విశ్వమానవాళికి సహనాన్ని, ప్రేమతత్వాన్ని, అహింసను, శాంతిని పంచిన బుద్ధుని బోధనలు ఆచరణ లో ఉండాలని, ఆ మహనీయుని బాటలో ప్రతీ ఒక్కరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య, మాజీ సర్పంచ్ గౌని గీత జంగయ్య గౌడ్, నాదిరి శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ పెంటమల జంగయ్య కొండ్రెడ్డి రాములు, రౌతు యాదయ్య, చిలువేరు జంగయ్య,పోలేమోని అయోధ్య,బుర్రి యాదయ్య గౌడ్, గౌని జైహింద్ గౌడ్,కురుమేటి రామకృష్ణ, పోలేమోని శేఖర్, గోరటి సాలయ్య, కురుమేటి డాన్ శీను, కురుమేటి అభిలాష్, గజ్జ అనిల్ గౌడ్, పెంటమళ్ళ శీను, యాచారం యాదయ్య కాజా మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ఈటెల రాజేందర్‌కు సన్మానం



నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రంలో గురువారం జరిగిన నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టబద్రుల ఎన్నికల సన్నాక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజెపి జాతీయ కార్యదర్శి ఈటల రాజేందర్‌ను మన్నెం రంజిత్ యాదవ్ యువసేన గజమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మన్నెం రంజిత్ యువసేన సభ్యులు కుంటిగొర్ల రాజశేఖర్, కడియం సైదులు, సతీష్ గౌడ్, ముద్ద నవీన్, తేల్కలపల్లి శ్రీను, మెండె అనిల్, వట్టికోటి శ్రవణ్, గంగుల దశరధ, పెద్దబోయిన రాజు, మన్నెం లింగయ్య, పల్లెబోయిన రవిందర్, సుధాకర్, అనిల్, ఈరబోయిన రమేష్, పరమేష్, నరేష్, పండు, మురళి, యాదగిరి, నాగరాజు, మహేందర్, శంకర్, అంజి, లింగస్వామి, ప్రశాంత్ మరియు పాల్గొన్నారు.

ఉరుమడ్లలో కేంద్ర ట్రైనీ అధికారుల బృందం పర్యటన



నవతెలంగాణ-చిట్యాలటౌన్

కంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలలో శిక్షణ పొందుతున్న వివిధ శాఖలకు సంబంధించిన ట్రైనీ అధికారులు గురువారం మండలంలోని ఉరుమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక వసతులను వారు పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓం ప్రకాష్ మినిస్టరి ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఢిల్లీ, సుభాష్ సింగ్ నీతి అయోగ్ రాజస్థాన్, దేబబ్రత మాలిక్ మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ కోల్కతా, మోహిత్ శర్మ యూపీఎస్సీ రాజస్థాన్, అయుష్ రాజ్, మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్కాస్టింగ్ పాట్నా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూదిగామ స్వామి, ఉపాధ్యాయులు కోనేటి కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ చింత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తరలింపును అరికట్టాలి

- రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గంలో అక్రమ మట్టి తలలింపును అరికట్టాలని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా ఆనువాలు కోల్పోయిన చెరువులను పునర్ధరించి రైతుల పంట పొలాలకు మట్టిని తరలించగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మాత్రం చెరువు మట్టిని అక్రమ దందాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. మిర్యాలగూడ మండలంలోని యాద్లారపల్లి చెరువు, రుద్రారం, వెంకటాద్రిపాలెం చెరువుల్లో వేలాది ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారని ఆరోపించారు. కమర్షియల్ అవసరాలకు, ఇటుక బట్టీలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. అనుమతి లేకుండా పగలు, రాత్రీ తేడా లేకుండా చెరువు నుంచి మట్టిని తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రైతుల నోట్లో మట్టిని కొట్టి అక్రమంగా చెరువు మట్టిని తరలించడమేంటని ప్రశ్నించారు. చెరువుల్లో అక్రమంగా మట్టిని తవ్వడం వల్ల పెద్దపెద్ద గుంటలు ఏర్పడుతాయని దాంతో భవిష్యత్తుల్లో ప్రమాదాలు జరుగుతాయని, దామరచర్లలో నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతిచెందారని ఆవేధన వ్యక్తం చేశారు. కొందరు అక్రమార్కులు చెరువు మట్టిని తోడేయడంతోపాటు చెరవు శిఖం భూములను అక్రమిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చెరువు మట్టి అక్రమ దందాకు చెక్ పెట్టాలని లేనట్లయితే బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిసికే ప్రసాద్ తదితరులు ఉన్నారు.

'తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు'

నవతెలంగాణ-మిర్యాలగూడ



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, ప్రశ్నించే గొంతు ప్రజా ఉద్యమ నాయకుడు తీన్మార్ మల్లన్నకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్- సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ పార్టీ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి. పరంగిరాము అన్నారు. ఈసందర్భంగా స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ సూచన మేరకు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అత్యధిక మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్. ఎండి జలీల్ బాబా, మహిళా విభాగం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. చెన్నబోయిన నరసమ్మ, పరంగి శాంతి కుమారి, యువజన సంఘం జిల్లా నాయకులు. ఎంఏ.అజీజ్ విద్యార్థి సంఘం నాయకులు. ప్రవీణ్ కుమార్, ఎండి.నసిర్, తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్ చెరువులో చేపలు లూటీ

- అదుపు చేయలేని పోలీసులు
- నష్టపోయిన మత్స్య
- సహకార సంఘం



నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని ఆమనగల్ చెరువులో గురువారం చేపలు పడుతుండగా పరిసర గ్రామాల ప్రజలు ఒక్కసారిగా మీద పడి లూటి చేశారు. వివరాల్లోకి వెళితే మండలంలో ఆమనగల్ చెరువును లక్షల రూపాయలకు చేపల వ్యాపారి కాంట్రాక్టు తీసుకున్నాడు. కాగా గురువారం ఆమనగల్ గ్రామ ప్రజలకు ఇవ్వాలని తీర్మానించారు. అనంతరం కాంట్రాక్టర్ చాపల తరలించడానికి సిద్ధమయ్యారు. గ్రామస్తుల కోసం చేపల అమ్మకం చేస్తున్నప్పటికీ కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా చెరువు నుండి బయటకు తీసుకొస్తున్న చాపల ట్రాక్టర్, వలలపై ఒక్కసారిగా ఎగబడి అందుకొని లూటీ చేశారు. ఇంత జరుగుతున్న స్టేషన్ నుండి వచ్చిన ఐదుగురు పోలీస్ సిబ్బంది అదుపు చేయకుండా వదిలేశారు. దీంతో చాపలు లూటీ జరిగింది. మత్స్య సహకార సంఘాల్లో సభ్యుల మధ్య విభేదాలు ఉండటమే సంఘం నష్టపోతున్నట్లు సభ్యులు వాపోయారు. దీంతో సంఘం సభ్యులు మరియు లక్షలు వెచ్చించి కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టర్ కు నష్టం వాటిల్లడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మత్సకార్మికుల కు ఉపాధి కల్పించే చెరువుపై లూటీ చేస్తున్న పట్టించుకునేవారు కరువైనారు. దీంతో మత్స్య సహకార సంఘం సభ్యులకు ,కాంట్రాక్టర్ కు తీవ్ర నష్టం వాటిలిందని వాపోయారు. ప్రభుత్వం దృష్టి సారించి మత్స్య కార్మికులకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఘనంగా మంత్రి పుట్టినరోజు వేడుకలు



నల్గొండ కలెక్టరేట్..

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలను జిల్లా కేంద్రం లోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. మంత్రి పుట్టినరోజు సందర్భంగా నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని భారీ కేకును ఏర్పాటు చేసి కట్ చేశారు. బాణాసంచాపేల్చి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వైద్యశాలలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజీ సర్పంచులు పుల్లెంల అచ్చాలు, స్రవంతి, మల్లేష్, పట్టణ అధ్యక్షులు భరత్ నాయకులు సట్టు సత్తయ్య, మాజీ ఎంపీటీసీ అయితరాజు యాదయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటగ్రఫీ



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినవేడుకలను కేతపల్లి మండలంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా కేక్ కట్ చేసే మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కంప సాటి శ్రీనివాస్ యాదవ్ ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్ ఎంపీటీసీ సభ్యులు దాచేపల్లి నర్మద కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల వీరన్న కోట పుల్లయ్య నకరికంటి మంగమ్మ, దాచేపల్లి నాగేశ్వరరావు, ప్రభాకర్ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటాం- భాస్కర్ రావు



నవతెలంగాణ-మిర్యాలగూడ

కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు బాస్కర్ రావు కోరారు. మిర్యాలగూడ మండలం జాలుబాయి తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జర్పుల లింగు విద్యుదాఘాతంతో మృతి చెందారు. లింగు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం వల్ల ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నుంచి 2 లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కు మంజూరు అయ్యింది, అట్టి చెక్కును గురువారం రెడ్డికాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ మాజీ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ గార్లతో కలిసి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిట్టిబాబు నాయక్, అన్నాభీమోజు నాగార్జున చారీ, పాక్స్ ఛైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, జర్పుల సేవ నాయక్, సైదా నాయక్, పల్లపు రామస్వామి, గుండెబోయిన చందుయాదవ్, కుంచం రాజ్ కుమార్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు: ఎస్పీ



నవతెలంగాణ-నల్లగొండటౌన్

అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ చందనా దీప్తి గురువారం తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఇసుక రీచ్ల నుంచి ఇసుక తెచ్చే వారు అనుమతి పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. కొంత మంది దళారులు,మధ్యవర్తులు ఎక్కువ సిమ్ కార్డులు కొని ఇసుకను ఆన్లైన్లో బుక్ చేసుకుని అత్యవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుకను ఆన్ లైన్ లో ఎవరి పేరు మీద బుక్ చేసుకుంటే అక్కడే సరఫరా చేయాలి అన్నారు. ఇసుక ట్రాక్టర్లను అనవసరంగా రోడ్ల పైన ఆపడం వల్ల అనేక ప్రమాదాల జరుగుతున్నాయని అలాంటి వారిపై ట్రాఫిక్ నిబంధనలు ప్రకారం కేసులు నమోదు చేయబడుతాయని అన్నారు.

ఉపఎన్నిక కౌంటింగ్ నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వరంగల్,ఖమ్మం,నల్గొండ శాసనమండలి ఉప ఎన్నిక కౌంటింగ్ ప్రక్రియలో కౌంటింగ్ సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. గురువారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ లో శాసనమండలి ఉప ఎన్నిక కౌంటింగ్ ప్రక్రియపై కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఓట్ల లెక్కింపులో సిబ్బంది షెడ్యూలు సమయం కంటే ముందే రావాలని, సమయానికి రిపోర్ట్ చేయాలని, సెల్ ఫోన్లను తీసుకురావద్దని చెప్పారు. ప్రాథమిక లెక్కింపులో చెల్లిన ఓట్లు, చెల్లని ఓట్ల వర్గీకరణలో పరిపూర్ణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోతే పాటించే ఎలిమినేషన్ ప్రక్రియ పై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ నటరాజ్, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, మాస్టర్ ట్రైనర్ బాలులు పాల్గొన్నారు.

మహనీయుల పురస్కారాలు అవార్డ్ అందుకున్న శశి కుమార్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామానికి చెందిన పంజాల శశి కుమార్ గత 6 సంవత్సరాలుగా చేస్తున్నటువంటి బ్లడ్ డొనేషన్లు, , సామాజిక సేవల ను గుర్తించి గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో మాతృ దేవోభవ ,పితృ దేవో భవ ఫౌండేషన్ పంచమ వార్షికోత్సవం సందర్భముగా మహనీయుల పురస్కారాలు (బెస్ట్ సర్వీస్) అవార్డు - 2024, అసిస్టెంట్ కమిషనర్ రెవెన్యూ డిపార్ట్మెంట్ సందీప్ బాగా , బ్లడ్ వరల్డ్ రికార్డ్ డా.సంపత్ కుమార్, టాలీవుడ్ నటుడు సంపూర్ణేష్ బాబు , కురుమేటి నవీన్ చేతుల మీదుగా ఈ అవార్డ్ ను అందుకున్నారు. శశి కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డ్ రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్క మిత్రులకి , మా రక్త దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము అని తెలిపారు.

అనంతరామశర్మ మరణం బడుగు బలహీన వర్గాలకు తీరనిలోటు

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

అనంతరామ శర్మ మరణం పేద బడుగు బలహీన వర్గాలకు తీరని లోటుఅని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. ప్రముఖ కమ్యూనిస్టు (మార్క్సిస్టు) యోధుడు పెన్నా అనంతరామ శర్మ మృతి పట్ల నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గురువారం తమ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. నల్లగొండ రామగిరిలోని వారి నివాసంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి.. నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, హాశం, పాలడుగు నాగార్జున, సలీం, పాలడుగు ప్రభావతి, మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్,మెరుగు గోపి,పట్టణ పార్టీ కార్యదర్శి సయ్యద్ జాఫర్,తదితరులు ఉన్నారు.

హుండీల లెక్కింపు వాయిదా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానములో చెర్వుగట్టు నందు . 24, శుక్రవారం గట్టుపైన, గట్టుకింద ఆలయముల భక్తులు సమర్పించిన కానుకల హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని కొన్ని అనివార్య కారణముల వలన వాయిదా వేసినట్లు ఆలయ ఈవో నవీన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఈ హుండీల లెక్కింపునకు తేదీని మరొక రోజు నిర్ణయించి లెక్కించనున్నట్లు పేర్కొన్నారు.

ఆరు నెలల్లో ఛీ అనిపించుకున్న సీఎం రేవంత్

- ఊహల కందని ఫలితాలు రాబోతున్నాయి
- మాజీ మంత్రి ఈటెల రాజేందర్



నవతెలంగాణ-దేవరకొండ

ఆరు నెలల కాలంలో ప్రజల చేత ఛీ అనిపించుకున్న కాంగ్రెస్ ముఖ్యమంత్రిలలో సీఎం రేవంత్ రెడ్డి అని బిజెపి జాతీయ నాయకులు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం పట్టణంలోని పిపిఆర్ ఫంక్షన్‌హాల్‌లో అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ శాసనమండలి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో ఊహలకందని ఫలితాలు రాబోతున్నాయని... ప్రజల తీర్పును ఎవరు పసికట్టలేరని ,ప్రజలే న్యాయ నిర్ణేతలన్నారు. నీతి నిజాయితీకి ధర్మ రక్ష పరిరక్షణకు అనుగుణంగా పనిచేస్తున్న పట్టభద్రుల బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. శాసనసభ బిజెపి ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రశ్నించే గొంతు కాదని వసూలు చేసే గొంతుక అన్నారు. కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేస్తే పట్టభద్రులు తప్పు చేసిన వారమవుతామన్నారు. అనంతరం మున్సిఫ్ కోర్టు, కన్యకా పరమేశ్వరి దేవాలయం పరిసర ప్రాంతాల్లో అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సమావేశంలో బిజెపి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి నేతకాని వెంకటేష్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి మనోహర్ రెడ్డి ,బిజెపి పార్లమెంటు అభ్యర్థి ఎస్ .సైదా రెడ్డి ,సుభాష్ చంద్ర జి ,జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి, కొప్పు భాష, కేతవత్ లాలు నాయక్, కర్నాటి సురేష్ ,అంకూరి నరసింహ, నక్క వెంకటేష్ యాదవ్, మల్లేష్ నాయక్ ,చెన మోని రాములు, నరేందర్ రెడ్డి ,వాస్కుల సుధాకర్, నేతాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: మిర్యాలగూడః హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన పట్టభ్యదుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలతో ఆరు గ్యారెంటీలను, 420 రకాల హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఫ్రీ బస్సు తప్ప ఏ గ్యారెంటీలను అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. కాంగ్రెస్‌లో చేరిన తరువాత అతనికి ప్రశ్నించే తత్వమే



లేదన్నారు. సంక్షోభంలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడంలో మోడికే సాధ్యమైందన్నారు.40 ఏండ్లుగా నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి, పార్టీ విస్తరణకు కృషి చేసి న్యాయవాదిగా పేద ప్రజలకు కోర్టు ద్వారా తగు న్యాయం జరిగేలా చూస్తూ అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో కొట్లాడిన ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి గుజ్జల శ్రీమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్‌నేత, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి, అసెంబ్లీ ప్రభారీ గోగు లచ్చిరెడ్డి, పట్టణ అధక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, నాయకులు సజ్జల నాగిరెడ్డి, బంటు సైదులు, కొండేటి సరిత, చిలుకూరి శ్యామ్, రమాదేవి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, గూడూరి శ్రీనివాస్, జానకిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రెండు బైకులు ఢీకొని ఒకరు మృతిచెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం రాత్రి పట్టణంలో చోటుచేసుకుంది. ఎస్సై రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. కొండమల్లేపల్లికి చెందిన ఆకారపు వెంకటయ్య, కోల్మంతలపాడు గ్రామానికి చెందిన వస్కుల కృష్ణయ్యలు బైక్ పై ఇద్దరు కోల్మంతలపాడు గ్రామానికి వెళ్తుండగా బుధవారం రాత్రి 8:30 సమయంలో దేవరకొండ రోడ్ ఎమ్మార్వో కార్యాలయం సమీపాన ఉన్న యూటర్న్ వద్ద రోడ్డు క్రాస్ అవుతున్న సమయంలో రెండు బైక్లు ఒకదానికొకటి బలంగా ఢీకొనడంతో బైక్ పై ఉన్నటువంటి ఆకారపు వెంకటయ్య, కృష్ణయ్యలకు తీవ్ర గాయాలు కాగా వీరిని వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్కు తరలిస్తుండగా మార్గమధ్యలో వెంకటయ్య మృతి చెందాడు. మృతుడికి ఓ కుమార్తె కుమారుడు ఉన్నారు మృతుని భార్య ఆకారపు మైసమ్మ, బుజ్జమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

ఈ వంతెనకు ...
మోక్షం ఎప్పుడు..?



- రెండేండ్లుగా ఆగిన నిర్మాణ పనులు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు

-నవతెలంగాణ -పెద్దవూర

నల్గొండ జిల్లా జిల్లా కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి లోని పెద్దవూర మండల కేంద్రంలోచిన్న వాగుపై ఉన్న నిజాం కాలం నాటి పాత వంతెన పక్కన నూతన వంతెన ఏర్పాటు చేస్తున్నారు. రెండేళ్ల కింద 50 లక్షలతో చేపట్టిన వంతెన పూర్తి కాక ఇప్పటికి పెండింగ్ లోనే ఉంది. ఇటు, అటు రెండు వైపుల వంతెనకు సరిపడా గ్రావెలింగ్ పనులు బీటీ వేసే పనులు అలాగే పెండింగ్‌లో ఉంచారు. ఇంకా 40 శాతం పనులు వదలి వేయడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుంది. నాగార్జున సాగర్, హైదరాబాద్‌జాతీయ రహదారి వంతెన ప్రాంతంలో గతుకుల తో పనులు పూర్తి కాక వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కోదాడ జడ్చర్ల రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఒక కిలోమీటర్ దూరం మండలం కేంద్రం లోరోడ్డు పనులు నిలిపి వేశారు. ఈ విషయం పట్ల అధికారులు పట్టించుకోవడంలేదని పలు విమర్శలు వస్తున్నాయి. వేసవి కాలం కూడా పూర్తి కావొస్తుంది. ఈ పనులు ఇంకెప్పుడు పూర్తి చేస్తారు అని జనాలు చర్చించుకొంటున్నారు. వర్షాకాలం ప్రారంభం నాటికైనా ఈ వంతెన వద్ద పనులు, రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయించి రాకపోకలు మెరుగగునట్లు చూడాలని సంబంధిత అధికారులను,నాయకులను మండల ప్రజలు కోరుతున్నారు.